ప్రజాశక్తి

గురువారం 25 సెప్టెంబర్ 2025 5

శ్రీ సత్యసాయి

నేడు 'అక్టోబర్ విప్లవం - విశిష్టత'పై సదస్సు

హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కదిరి టౌన్

'అక్టోబర్ విప్లవం–విశిష్టత' అన్న అంశంపై కదిరి పట్టణంలో జిల్లా స్థాయి సదస్సును సోమవారం నిర్వహిస్తున్నట్లు సీపీఎం పట్టణ కార్యదర్శి జగన్మోహన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కదిరి పట్టణం కోనేరు వద్ద ఉన్న ఎస్‌కె ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యే సదస్సుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, సీనియర్ నాయకులు జి.ఓబుళుహాజరవుతారన్నారు. సదస్సుకు ముందు ఆర్‌అండ్‌బి బంగ్లా నుంచి కోనేరు సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సదస్సుకు పట్టణంలోని పుర ప్రముఖులు, మేధావులు, అభ్యుదయ వాదులు, వామపక్ష శ్రేయోభిలాషులు హాజరై జయప్రదం చేయాలని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జగన్మోహన్, కమిటీ సభ్యులు సాంబశివ, రామ్మోహన్, బాబ్జాన్ సుధాకర్ రెడ్డి కోరారు.

కోమలి రైల్వే స్టేషన్ వద్ద 2వ సారి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేస్తున్న పోలీసులు

అసలేం జరిగింది..?

◆ మరోసారి సీన్ రీకన్‌స్ట్రక్షన్

◆ టీటీడీ మాజీ ఏవీఎస్‌వో మృతిపై కొనసాగుతున్న విచారణ

◆ అన్ని కోణాల్లోనూ ముమ్మర దర్యాప్తు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

టీటీడీ మాజీ ఏవీఎస్‌వో, తిరుపతి పరకామణి కేసులో కీలక సాక్షి సతీష్ కుమార్ మృతిపై దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. ఆయన మృతి ఎలా జరిగిందన్న విషయంపై అన్ని కోణాల్లో గత రెండు రోజులుగా వివరాలను సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా సతీష్‌కుమార్ మరణించిన ప్రాంతంలో ఆదివారం రెండవ సారి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. సతీష్ ఎత్తు, బరువు ఉన్న బొమ్మలను తయారు చేసి గుంతకల్ నుంచి చెన్నై వెళ్తున్న చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి కిందకు తోసేశారు. ఇలా మూడు బొమ్మలతో ప్రయోగం చేశారు. బొమ్మను తోసేసిన సమయంలో అది ఎంత దూరంలో పడుతుంది..? సతీష్ కుమార్ మృత దేహం ఎంత దూరంలో పడి ఉందన్న వివరాలను గుర్తించే విచారణ చేపట్టారు. ఓ వ్యక్తి రైలు నుంచి దూకితే ఎంత దూరం పడతాడు.. రైలు నుంచి ఎవరైనా తోసేస్తే ఎంత దూరం పడతారన్న విషయాలపై క్షుణ్ణంగా దర్యాప్తు చేశారు. పోలీసులు విసిరిన బొమ్మల్లో మొదట బొమ్మ నిలబడి ఉండగా తోసేయగా అది 61 మీటర్ల దూరంలో పడింది. రెండోవది నిలబడి నిద్రిస్తున్న బొమ్మను విసరగా దాదాపు 88 అడుగులు దూరం పడింది. మూడో బొమ్మ కూర్చుని రైలు నుంచి జారి పడినట్లు విసరగా 46 అడుగుల దూరంలో పడింది. ఈ వివరాలతో సతీష్‌కుమార్ మృతదేహం పడి ఉన్న దూరాన్ని లెక్క గట్టారు. మరో వైపు సతీష్ కుమార్ గుంతకల్ నుంచి తిరుపతికి బయలుదేరినప్పటి నుంచి సిసి ఫుటేజ్‌ల్లో ఆయన ప్రయాణంకు తీసుకువెళ్లిన బ్యాగు నుంచి ఆ రైలులో ప్రయాణించిన దాదాపు 1000 నుంచి 1400 మంది ప్రయాణికుల వివరాలను సేకరించారు. ప్రయాణికుల్లో ఎవరైనా నేరస్తులు ఉన్నారా.. అన్న కోణంలో కూడా వివరాలు సేకరిస్తున్నారు. కాగా సతీష్ కుమార్ రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని ఏ వన్ బోగీలో సీట్ బుక్ చేసుకున్నాడు. అయితే అతని బ్యాగు అదే బోగీలోని వేరే నెంబర్ సీటు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఈ బ్యాగును ఇప్పటికే తిరుపతి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సతీష్‌కుమార్‌ది ముమ్మాటికి హత్యనే అంటూ ఆయన సోదరుడు శ్రీహరి గుత్తి రైల్వే పోలీసులకు మరోమారు తెలిపారు. టీటీడీ పరకామణి కేసులోని నిందితులు కొందరు తన సోదరుడిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తును చేస్తూ కేసును ఓ కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

రబీలోనూ మందగమనమే..!

◆ వర్షాభావంలో వ్యత్యాసం.. సాగుపై ప్రభావం... ◆ తగ్గిన అన్ని పంటల సాగు విస్తీర్ణం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లాలో రబీ పంటల సాగు కూడా ఆశాజనకంగా సాగలేదు. 35 శాతంలోపే రబీ సాగు ముందుకు సాగింది. గత నెలలో కొద్దిపాటి వర్షాలొచ్చినప్పటికీ సాగు విస్తీర్ణం పెరగలేదు. అనంతపురం జిల్లాలో రబీలో సాధారణ సాగు 3.12 లక్షలుగా వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అయితే ఇప్పటి వరకు సాగైంది కేవలం 92 వేల ఎకరాల వరకే ఉండటం గమనార్హం. ఇక రబీలో సాగయ్యే ప్రధాన పంటల సాగుకు సమయం కూడా ముగిసినట్టేనని రైతులు చెబుతున్నారు. గత నెలలో కొంత వరకు వర్షాలొచ్చినప్పటికీ రైతులు సాగుపై మొగ్గు చూపలేదు. ప్రధానంగా గిట్టుబాటు ధరల్లేకపోవడం వంటి కారణాలతో ఆసక్తి చూపలేదు. ఇక పెరగబోయే సాగు విస్తీరణం కూడా నామ మాత్రంగానే ఉండే అవకాశముండే అవకాశముంది.

35 శాతం రబీ సాగు

రబీలో అనంతపురం జిల్లాలో సాధారణంగా 3.12 లక్షల ఎకరాలు సాగవ్వాల్సి ఉండగా కేవలం 92 వేలు వరకే అయ్యింది. అంచనాలో 35 శాతమే అయింది. పంటల వారీగా చూస్తే రబీలో ప్రధాన పంట పప్పుశనగ సాధారణ సాగు ఈ సీజన్‌లో 1.60 లక్షల ఉండగా ఇప్పటికి 81 వేల ఎకరాల్లో అయింది. ప్రధాన పంట సాగు విస్తీర్ణం 50 శాతం పడిపోయింది. ఈ పంట సాగుకు సమయం కూడా అయిపోయిందని రైతులు చెబుతున్నారు. వేసిన పంట కూడా గత నెలలో పడిన వర్షాలకు దెబ్బతినడంతో రైతులు దున్నేసుకున్నారు. ఈ పంట కాకుండా తక్కిన అన్ని రకాల పంటలు కలిపి పది వేల ఎకరాల్లోనే సాగయ్యాయి. పప్పుశనగ తరువాత నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో వేరుశనగ సాగు అయ్యేది. ఇది సాధారణ సాగు 44 వేల ఎకరాలయితే కేవలం 1400 ఎకరాల్లోనే ఇది సాగైంది. మొక్కజొన్న 20 వేల ఎకరాల్లో అవ్వాల్సి ఉంటే 2300 ఎకరాల్లోనే సాగైంది. ఇలా ప్రధాన పంటల సాగు అన్నీ నామమాత్రంగానే రబీలో సాగయ్యాయి. ఖరీఫ్‌లోనూ జిల్లాలో ఇదే పరిస్థితి కొనసాగింది.

అక్టోబర్‌లో మంచి వర్షాలొచ్చినా ..

అక్టోబర్ మధ్యలో మంచి వర్షాలే వచ్చాయి. సీజన్ ప్రారంభమైన జూన్ నుంచి ఇప్పటి వరకు నెలల వారీగా చూస్తే వర్షపాతంలో అనేక వ్యత్యాసాలున్నాయి. మొత్తంగా చూసినప్పుడు సాధారణ వర్షపాతమే ఈ ఏడాది పడినట్టు కనిపిస్తోంది. ఖరీఫ్ సీజన్ ఆరంభమైన జూన్ నుంచి సెప్టంబర్ వరకు కలిపి మొత్తం 321.5 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 335 మిల్లీమీటర్లు నమోదయింది. 4.3 శాతం అధికంగా వర్షపాతం పడినట్టు కనిపిస్తోంది. నెలల వారీగా చూస్తే జూన్‌లో సాధారణ వర్షపాతం 61.2 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 47.9 మిల్లీమీటర్లు పడింది. సాధారణ వర్షపాతంలో 21.7 శాతం లోటుపడింది. జులై నెలలో 64.3మిల్లీమీటర్లకుగానూ 34.7 మిల్లీమీటర్లే పడింది. 46 శాతం వర్షపాతం లోటుంది. ఆగస్టు నెలలో వస్తే సాధారణ వర్షపాతం 84.4 మిల్లీమీటర్లకుగానూ 165.9 మిల్లీమీటర్లు పడింది. సాధారణం కంటే 96.6 శాతం పడింది. ఖరీఫ్ సీజన్‌లో ఆఖరు మాసమైన సెప్టంబర్‌లో సాధారణ వర్షపాతం 111.6 మిల్లీమీటర్లకుగానూ 87 మిల్లీమీటర్లు పడింది. సాధారణం కంటే 22 శాతం లోటు వర్షపాతం నమోదయ్యింది. రబీ ఆరంభమైన అక్టోబర్ మాసంలో సాధారణ వర్షపాతం 100.7 మిల్లీమీటర్లు అయితే 106.6 మిల్లీమీటర్లు నమోదయింది. సాధారణం కంటే అధికంగా వర్షపాతం పడింది. మొత్తంగా జూన్ నుంచి ఇప్పటి వరకు 442 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా 448.8 మిల్లీమీటర్లు పడింది. ఇలా వర్షపాతం రావడంలో వ్యత్యాసాలు పంటల సాగుపై ప్రభావం చూపాయి. సరైన సమయంలో వర్షాల్లేకపోవడంతో పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపలేదు.

నీటితో మరువ పారుతున్న బుక్కపట్నం చెరువు

మరువపారిన బుక్కపట్నం చెరువు

కొత్తచెరువు : రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద చెరువు అయినా బుక్కపట్నం చెరువు పూర్తి స్థాయిలో నిండింది. ఇటీవల చిత్రావతి నీరు చెరువులోకి వచ్చాయి. దీంతో పాటు హంద్రీనీవా కాలువ నుంచి నీరు వదలడంతో చెరువు పూర్తి స్థాయిలో నిండింది. ఆదివారం మధ్యాహ్నానికి చెరువు పూర్తిగా నిండి మరువపారింది. చెరువు మరవపారుతుండడంతో నీటిని చూసేందుకు సమీప గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. చెరువు నీటితో నిండడంతో దీనికింద ఉన్న 3170 ఎకరాల ఆయకట్టు సాగులోకి రానుంది.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండల పరిధిలోని మణే సముద్రంలో గత పది రోజులుగా సప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాలల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ – 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా సప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, పరిపాలన అధికారి బి.గంగిరెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు అనేక సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు కావాలన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలకు శ్రీకష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ ఎం.సుధాకర్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మురళీధర్ రావుల నుంచి అభినందనలు అందుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీఓలు కేశవరెడ్డి, పార్థసారథి వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి

కార్మికులందరికీ ఇఎస్ఐ ప్రయోజనాలు

◆ ఆరోగ్య బీమాతో కుటుంబానికి భద్రత ◆ ఇఎస్ఐ అనంతపురం శాఖ మేనేజర్ ఎ.జగదీశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

వివిధ ప్రయివేటు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసే కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఇఎస్ఐ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఇఎస్ఐ అనంతపురం శాఖ కార్యాలయం మేనేజర్ ఎ.జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇఎస్ఐ పథకం ప్రయోజనాలు పొందడం ప్రతి కార్మికుడి హక్కు అన్నారు. ఇఎస్ఐ ప్రాధాన్యత, ప్రయోజనాలు, చందా షరతులు, అవధి, రేటు తదితర అంశాలను ప్రజాశక్తి ముఖాముఖిలో తెలియజేశారు.

ఎ.జగదీశ్వర్‌రెడ్డి

ప్ర: ఇఎస్ఐ వల్ల ప్రయోజనాలు ఏమిటి

మేనేజర్ : కార్మికులు అనారోగ్యానికి గురైనప్పుడు ఉచితంగా వైద్య చికిత్సలు పొందవచ్చు. ఇఎస్ఐ గుర్తింపు కార్డు పొంది ఉన్న ప్రతి కార్మికుడికి, వారి కుటుంబానికి ఆరోగ్య భద్రత లభిస్తుంది. 34 దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య చికిత్సలు ఉచితంగా పొందవచ్చు. కార్మికులు తాత్కాలిక వైకల్యం ఏర్పడితే వారికి అశక్తి ఉన్నంత వరకు సగటు దినసరి వేతనంలో 90 శాతం చెల్లిస్తారు. శాశ్వత వైక్యల్యం చెందితే జీవితాంతం మెడికల్ బోర్డు నిర్ణయించిన రేటు ఆధారంగా ప్రయోజనం పొందవచ్చు. కార్మికులు పని చేస్తూ మృతి చెందితే భార్యకు జీవితాంతం, లేదా పునర్ వివాహం వరకు, మగ పిల్లలకు 25 సంవత్సరాల వయసు వరకు,

ఆడపిల్లలకు వివాహం వరకు పింఛన్ లభిస్తుంది.

ప్ర: ప్రసూతి ప్రయోజనాలు ఏమిటి.?

మేనేజర్ : ఇఎస్‌లో మహిళా కార్మికులకు ప్రసూతి ప్రయోజనాలు ఉంటాయి. మొదటి ప్రసవాలకు 26 వారాలు సెలవులు వర్తిస్తాయి. దత్తత, అద్దె గర్భం ద్వారా బిడ్డను పెంచిన వారికి 12 వారాలు సెలవుతో కూడిన దినసరి వేతనం 100 శాతం పొందవచ్చు. బీమా చేసుకున్న వ్యక్తికి అతని కుటుంబ సభ్యులకు హాస్పిటలైజేషన్‌తో సహా వారి అర్హతను అనుసరించి వైద్య సంరక్షణ సౌకర్యం లభిస్తుంది. సూపర్‌స్పెషాలిటీ ట్రీట్‌మెంట్, అంత్యక్రియలకు రూ.15 వేలు, పునరావాస భృతి, వృత్తి పరమైన పునరావాసం, ఉద్యోగ విరమణ, స్వచ్ఛంద విరమణ, ప్రీ మెచూర్ రిటైర్‌మెంట్, రాజీవ్‌గాంధీ శ్రామిక కళ్యాణయోజన (నిరుద్యోగభృతి), అటల్ బీమిత వ్యక్తి కళ్యాణ యోజన వంటి ప్రయోజనాలు లభిస్తాయి.

ప్ర:ఎవరెవరూ ఇఎస్ఐ పథకానికి అర్హులు.? జిల్లాలో ఎంత మంది ఉన్నారు.?

మేనేజర్ : ప్రయివేట్, ప్రభుత్వ రంగాల్లో పని చేస్తూ రూ.21 వేల వేతనంలోపు పొందే వారూ ప్రతి ఒక్కరూ ఇఎస్ఐ అర్హులే. 10 మంది పని చేసే వర్క్‌షాపు నుంచి భారీ పరిశ్రమల్లో పని చేసే కార్మికులందరూ ఇఎస్ఐ సౌకర్యం పొందవచ్చు. అనంతపురం జిల్లాలో 40 వేల మంది పైబడి ఇఎస్ఐ గుర్తింపు కార్డు పొందిన కార్మికులు ఉన్నారు. వారందరికీ ఇఎస్ఐ ఫలాలు అందుతాయి.

ప్ర: ప్రయివేటు రంగాల్లో ఇఎస్ఐ సక్రమంగా అమలు జరుగుతోందా.?

మేనేజర్ : కార్మికులతో పని చేయిస్తున్న ప్రయివేటు సంస్థలు వారి భద్రతకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు కల్పిస్తున్న సౌకర్యాలు అందడంలో యజమానులు వారి వంతుగా ఇఎస్ఐ చందా చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం నుంచి ఖచ్చితమైన ఆదేశాలు ఉన్న నేపథ్యంలో ఆయా యాజమాన్యాలు కార్మికుల కోసం చందా చెల్లిస్తున్నారు. ప్రభుత్వం తరుపున అవగాహన కల్పిస్తున్నాం. కార్మికులు వారి హక్కులపై అవగాహన కలిగి యాజమాన్యాలతో మాట్లాడి ఇఎస్ఐ సదుపాయం పొందాలి.

స్ఫూర్తి ప్రదాత భక్త కనకదాసు

◆ మంత్రి సవిత, ఎంపీ బీకే, ఎమ్మెల్యే బాలకృష్ణ ◆ పురంలో ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

కనకదాస జయంత్యుత్సవాల్లో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం

భక్త కనకదాసు జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి, పురం శాసనసభ్యులు నందమూరి బాలకష్ణ తెలియజేశారు. ఆదివారం హిందూపురం పట్టణంలో భక్త కనకదాసు జయంతి వేడుకలు కురువ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. తొలుత కురువ సంఘం నుండి నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన కురుబలు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కేరళ బందం నత్యం చేస్తూ సందడి చేశారు. పలువురు భక్త కనకదాసు వేషధారణలో ర్యాలీలో పాల్గొన్నారు. డప్పుల వాయిస్తూ కంబళి ధరించి కురుబలు ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రి సవితతో పాటు ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ తదితరులు ప్రత్యేక వాహనంపై ప్రజలకు అభివాదం చేస్తూ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న కనకదాసు విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కనకదాసు విగ్రహానికి భారీ పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడారు. సమాజ హితం కోసం కషిచేసిన ఆదర్శ పురుషుడు భక్త కనకదాసు అన్నారు. తన ఆధ్యాత్మిక గీతాల ద్వారా సమాజ చైతన్యం కోసం కనకదాసు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీలకు చెందిన నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, కురుబలు పాల్గొన్నారు.

హిందూపురాన్ని అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

అభివృద్ధి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న బాలయ్య

నందమూరి కుటుంబాన్ని ఆదరిస్తున్న హిందూపురం ప్రజల రుణం తీర్చుకోలేనదని, ఈ ప్రాంతం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలియజేశారు. నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎంపి పార్థసారధితో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. మలగూరు గ్రామంలో రూ.26 లక్షలతో నిర్మించిన నూతన పశువుల ఆసుపత్రిని ప్రారంభించారు. హిందూపురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో రూ. 80 లక్షలతో నిర్మించిన ఆసుపత్రిని ప్రారంభించారు. హిందూపురం పట్టణంలో రూ.92.50 కోట్లతో అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఇతర మౌళిక సదుపాయాల కోసం చేపట్టిన పనులకు సంబంధించి బాలాజి సర్కిల్‌లో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ప్రారంభించారు. ముదిరెడ్డిపల్లిలో హిందూపురం పట్టణం ముదిరెడ్డిపల్లిలో చేనేత కార్మికులకు రూ. 18 లక్షల విలువ చేసే చేనేత పరికరాలను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే హిందూపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజినప్ప, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

ప్రజాశక్తి-మడకశిర టౌన్

స్థానిక డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ఆదివారం పట్టణ పరిధిలోని చీపులేటి గ్రామంలో ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటినట్లు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగ సాయిప్రసాద్ తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపులో భాగంగా గ్రామంలో వివిధ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు రఘునాథ్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయితీపై ఉలవలు

ప్రజాశక్తి-గాండ్లపెంట

రైతు సేవా కేంద్రాల్లో ఉలవలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సయ్యద్ షాదాబ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 80 శాతం సబ్సిడీతో 10 కిలోల బ్యాగు రూ. 112 కు అందజేస్తామన్నారు. కావాల్సిన రైతులు పట్టాదారు పాసుబుక్కు, ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్‌తో ఆర్‌ఎస్‌కెలో సంప్రదించాలన్నారు.

మూర్ఛవ్యాధిపై అపోహాలు వద్దు

మాట్లాడుతున్న ముతవల్లి అస్లాం బాషా

ప్రజాశక్తి-హిందూపురం

మూర్ఛ వ్యాధిగ్రస్తులు అపోహలను విడనాడి క్రమం తప్పకుండా మందులు తీసుకుని వ్యాధిని అదుపులో ఉంచుకోవాలని జన విజ్ఞాన వేదిక ప్రతినిధి డాక్టర్ ఈటి రామ్మూర్తి సూచించారు. పట్టణంలోని అల్ హిలాల్ పాఠశాల ఆవరణలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరాన్ని జామియా మసీద్ ముతవల్లి అస్లాం బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈటి రామ్మూర్తి 142 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. అనంతరం ముతవల్లి అస్లాం బాషా మాట్లాడుతూ మూర్ఛవ్యాధి నివారణ కోసం జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. డాక్టర్ ఈటి రామ్మూర్తి మూర్ఛ వ్యాధి గ్రస్తులు తీసుకోవాల్సిన వైద్య చికిత్సలు, జాగ్రత్తల గురించి తెలియజేశారు. క్రమం తప్పకుండా వైద్యుల సూచనల మేరకు మందులు వాడితే వ్యాధి ముదరకుండా అదుపులో ఉంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు రామకష్ణ, అతావుల్లా, జిఆర్ శ్రీనివాసులు, నాగేంద్ర చారి, టీకే లక్ష్మీపతి, ఉగ్రప్ప, నాగరాజు గుప్తా, ఎం.రామకష్ణ, బాలగంగాధర్ నాయక్, అబ్దుల్ హక్, విశ్వనాథాచారి, మంజునాథాచారి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయస్థాయి జూడో పోటీలకు చిగిచెర్ల విద్యార్థులు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఇటీవల విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ జూడో పోటీల్లో మండలంలోని చిగిచెర్ల గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటి జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు పిడి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బాలుర 45 కిలోల విభాగంలో విక్రాంత్, 50 కిలోల విభాగంలో అఫ్జల్ మెహరాజ్, బాలికల 28 కిలోల విభాగంలో సంజన ఎంపికయ్యారు. వీరు హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొంటారని పిడి తెలిపారు. విద్యార్థులను హెచ్ఎం తిమ్మారెడ్డి, పిడి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

త్వరలో శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాలు

ప్రజాశక్తి-సోమందేపల్లి

త్వరలో పెనుకొండ పట్టణంలో శ్రీకృష్ణదేవరాయలు ఉత్సవాలు నిర్వహిస్తామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. శ్రీసజ్జగంట రంగనాథస్వామి బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమందేపల్లిలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా మంత్రి సవిత, ఎంపీ బికె.పార్థసారథి, అహుడా ఛైర్మన్ టిసి.వరుణ్, పెనుకొండ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు నర్సింగరావు, స్వచ్ఛాంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ భవానీ రవికుమార్, అహుడా మాజీ ఛైర్మన్ మహాలక్ష్మీ శ్రీనివాస్, తదితరులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ చక్రవర్తుల్లో శ్రీకృష్ణ దేవ రాయలు ఒకరన్నారు. ఓ వైపు విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరిస్తూనే మరోవైపు ప్రజారంజక పాలన సాగించారన్నారు. పెనుకొండను రాజధానిగా చేసుకుని పాలించడం ఈ ప్రాంతవాసుల అదృష్టం అన్నారు. ఎన్నో చెరువులు నిర్మించారన్నారు. రాయలు స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సిఎం చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని, ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కాపులు, బలిజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నారన్నారు. సోమందేపల్లిలో రాయలు విగ్రహ ఏర్పాటుకు అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత ఎంపీ పార్థసారథి 50 సెంట్ల స్థలం కేటాయించగా కూటమి ప్రభుత్వం పట్టా మంజూరు చేసిందన్నారు. భవన నిర్మాణానికి రూ. కోటి మంజూరు చేయాలని ఆమె ఎంపీని కోరారు. తనవంతు సాయం చేస్తానని తెలిపారు. 'మహా బలిజ మహనీయులు-మన జాతి నిర్మాతలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎంపీ పార్థసారథి భవన నిర్మాణానికి రూ. 50 లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

సోమందేపల్లిలో రాయలు విగ్రహావిష్కరణలో మంత్రి

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సవిత, పక్కన ఎంపీ పార్థసారథి

అనంతరం బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో అతిథులను సన్మానించారు. బలిజలు వారికి కేటాయించిన స్థలంలో సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బలిజ సంఘ అధ్యక్షులు అశ్వత్థ, ఉపాధ్యక్షులు రమణప్ప, నాయకులు రమేష్, రంగప్ప, నాగమణి, రెడ్డిశేఖర్, సోమశేఖర్, నారాయణస్వామి, సుమిత్ర, గంగాధర్, కూటమి నాయకులు, బలిజలు పాల్గొన్నారు.

రాజకీయాల్లో నూతన ఒరవడి తెచ్చిన ఎన్టీఆర్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-సోమందేపల్లి

రాజకీయాల్లో నూతన ఒరవడి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే అని ఎమ్మెల్యే బాలకృష్ణ పేర్కొన్నారు. సోమందేపల్లిలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహా విష్కరణ కార్యక్రమానికి బాలయ్య ముఖ్యఅతిథిగా హాజరు కాగా మంత్రి సవిత, ఎంపి బికె.పార్థసారథి, ఎమ్మెల్యేలు ఎంఎస్.రాజు, పల్లె సింధూరరెడ్డి, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. బాలయ్య మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తిని జాతీయస్థాయిలో ఇనుమడింపజేసిన మహనీయులు ఎన్టీఆర్ అన్నారు. నటనతోనే కాకుండా రాజకీయాల్లో ప్రజల అభిమానం చూరగొన్నారన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి పేదలకు రూ. 2కే కిలో బియ్యం, పక్కాగృహాలు, ఉచిత విద్య, వైద్య విధానాలు తీసుకొచ్చారన్నారు. ప్రధానంగా కొన్ని వర్గాలకే పరిమితమైన రాజకీయాల్లోకి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. స్థానిక సంస్థలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేశారన్నారు. తనకు 65 ఏళ్లని ఇప్పటికే 50 ఏళ్లుగా ప్రధాన నటుడిగా రాణించానని, మరో 20 ఏళ్లు నటుడిగా ఉంటానన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలయ్య, పక్కన మంత్రి సవిత, ఎంపి పార్థసారథి, ఎమ్మెల్యే రాజు, పల్లె సింధూరరెడ్డి

ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి-అమడగూరు

మండలంలోని మహమ్మదాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆదివారం సంఘం ఛైర్‌పర్సన్ కమ్మల నరేష్ అధ్యక్షతన 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సబ్ డివిజినల్ సహకార అధికారి జనార్ధన, షాహిద్ బాషా, బ్యాంక్ మేనేజర్ సునీత, సూపర్వైజర్ బ్రాహ్మచారి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధి, ఆత్మ నిర్భర భారత్, సహకార సంఘాల ప్రాముఖ్యతను వివరించారు. రైతులకు రుణాలు, ఆన్‌లైన్‌లో అన్ని రకాల సేవలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిఇఒ సూర్యనారాయణరెడ్డి, ఉత్తమ్‌రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ కమ్మల వెంకటశేషయ్య, డైరెక్టర్లు చంద్ర, నరసింహులు, రైతు సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

అమడగూరులో సహకార వారోత్సవాల్లో మాట్లాడుతున్న సొసైటీ ఛైర్‌పర్సన్ నరేష్

సొసైటీల ద్వారా రైతులకు ప్రయోజనాలు

పుట్టపర్తి రూరల్ : ప్రాథమిక సహకార పరపతి సంఘాల(సొసైటీ) ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని పుట్టపర్తి సొసైటీ అధ్యక్షులు ముమ్మినేని వెంకటరాముడు తెలిపారు. 72వ అఖిల భారత సహకార సంఘాల వారోత్సవాల్లో భాగంగా పుట్టపర్తి సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకూ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం రైతులకు అవగాహనక కార్యక్రమం నిర్వహించారు. వెంకటరాముడు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలతో పాటు ఎరువులు, విత్తనాలు, ఫర్టిలైజర్స్ మందులు రాయితీ ధరతో ఇస్తామన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందజేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ అధికారి జె.ఆదినారాయణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.ప్రభాకర్‌నాయక్, సీఈఓ రవిశంకర్‌రెడ్డి, పుట్టపర్తి ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పరిగి : స్థానిక సొసైటీ కార్యాలయంలో ఛైర్మన్ చెన్నకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అఖిల భారత సహ కార వారోత్సవాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు పలు విధాలుగా చేయూతనందిస్తున్నామన్నారు. జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఎన్ఆర్.జయమ్మ మాట్లాడుతూ సహకార్ సే సమృద్ధి సహకారం ద్వారా సమాజ శ్రేయస్సుకు తోడ్పాటునందించటమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పిహెచ్ శ్రీరాములు మాట్లాడుతూ సహకార సంఘాల్లో పని చేస్తున్న సిబ్బందికి శిక్షణ, పరిశోధన కోసం త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించిందని, ఇది సహకార రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, సిఇఒ గురుమూర్తి, ఆఫీస్ అసిస్టెంట్ నరసింహమూర్తి, కంప్యూటర్ ఆపరేటర్ ఎల్.తిప్పానాయక్, సభ్యులు పాల్గొన్నారు.



రాముడు సమాధి వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కోటి రాముడికి నివాళి

బత్తలపల్లి : మాజీ సర్పంచి కోటి రాముడి 13వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం కుటుంబ సభ్యులు బత్తలపల్లిలోని కోటి రాముడి స్మృతివనంలో ఘనం గా నిర్వహించారు. ముందుగా ఆయన సమాధికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పలువురు మాట్లాడుతూ మండలంలో వెనుకబడిన వర్గాల ప్రజలకు అండగా నిలిచిన కోటి రాముడు ఆ తర్వాత రాజకీయాల్లో ప్రవేశించి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారని కొనియా డారు. కార్యక్ర మంలో కోటిరాముడు కుమారుడు కోటి సూర్య ప్రకాష్ బాబు, భార్య యల్లమ్మ, జడ్పీటీసీ కోటి సుధ, ఉప సర్పంచి కోటి గోపీనాథ్, మాతంగి పరుశురామ్, బాబు, సాకే గోపాల్, బిల్లె సురేష్, కోటి ఆంజనేయలు, కప్పల సూరి, కోటి సురేష్, కప్పల రవి, హసన్‌సాబ్, పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

గోరంట్ల : పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం టిడిపి నాయకుడు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ముందుగా ఆలయం లో నిమ్మల శ్రీధర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భోజనం అనంతరం అయ్యప్ప మాలధారులు నిమ్మల శ్రీధర్, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరిలను సన్మానించారు. కార్యక్రమం లో అజ్మతుల్లా, నరసింహులు, మల్లికార్జున, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవినాయక్ పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం చేస్తున్న నిమ్మల శ్రీధర్



వాల్మీకి ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

వాల్మీకి ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండ నియోజకవర్గ వాల్మీకి ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణం లోని రామ బురుజు అంజనేయస్వామి ఆలయంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూర్యనారాయణ, నారా యణస్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నియోజక వర్గ గౌరవాధ్యక్షులుగా నరసింహమూర్తి, అధ్యక్షులుగా సత్యమయ్య, ప్రధాన కార్యదర్శిగా నరసింహులు, కోశాధికారిగా రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.ఆంజనేయులు, గౌరవ సలహాదారు లుగా రాఘ వయ్య, ఈశ్వర్ ప్రసాద్‌లను ఎన్నుకు న్నారు. అలాగే పెనుకొండ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లుగా శివప్రసాద్, వసంత్, రొద్దం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సంజీవ్, అశోక్, సోమందేపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నాగరాజు, నవీన్‌కుమార్, పరిగి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వెంకటేష్, సజ్జరాయప్ప, గోరంట్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రామకృష్ణ, పవన్ కుమార్‌లను ఎన్నుకొన్నారు. వారు మాట్లాడుతూ పేద వాల్మీకి విద్యార్థులకు చేయూత నివ్వాలని, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై పోరాటం కొనసాగించాలని, ఏటా వాల్మీకి ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, ఈశ్వరయ్య, శివయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, శివన్న, కేశప్ప, రమేష్, రంగేష్ కుమార్, మెహర్ బాబా, విజ్ఞాన్ మల్లికార్జున, గోవిందప్ప, సుబ్రమణ్యం, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకుందాం

ప్రజాశక్తి-కొత్తచెరువు

గ్రంథాలయ ఉద్యమకారులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, ఎస్ఆర్.రంగనాథం, పొత్తూరు నాగభూషణ, ఎంజి.వెంకటరమణయ్యలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని గ్రంథాలయ అధికారి రమేష్‌నాయక్ సూచించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజైన ఆదివారం గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళు లర్పించి, వారి సేవలను కొనియాడారు. మొట్ట మొదట గ్రంథాలయాలు ఏర్పాటు చేసిన ఘనత వారికే దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శం గా తీసుకోవాలని కోరారు. గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు, నిరుద్యోగులు, పాఠకులు, ప్రజలు ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో పాఠకులు వెంకటప్ప, రాజేష్, నరసింహులు, మహమ్మద్, నాగేంద్ర, రాఘవేంద్ర పాల్గొన్నారు.

గోరంట్ల : స్థానిక గ్రంథాలయంలో అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూష ణం, ఎస్ఆర్.రంగనాథన్ గ్రంథాలయాల స్థాపన, అభివృద్ధికి సొంత ఆస్తులు దానం చేయడంతో పాటు వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులని కొనియాడారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రిటైర్డ్ ఎంఇఒ శ్రీరాములు, ఉపాధ్యక్షులు శ్రీదేవి, కార్యవర్గ సభ్యులు నరహరిమూర్తి, వెంకటరమణప్ప, లక్ష్మీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తచెరువులో గ్రంథాలయ వారోత్సవాలో పాల్గొన్న పాఠకులు

ఇదేనా 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర'..!

కొత్తచెరువు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-సర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశు భ్రతపై అవగాహన కల్పించి చైతన్యం తేవాల్సి ఉంది. అలాగే ఎక్కడికక్కడ వీధులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచాల్సి ఉంది. అయితే కొత్తచెరువులోని సచివాల యం-3 వద్ద పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గత శనివారమే(ఈ నెలలో మూడో శనివారం కావడంతో) అంతటా ఆర్భాటంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టారు. అయితే స్థానిక సంత మార్కెట్‌లో ఉన్న సచివాలయం-3 వద్ద పేరుకుపోయిన చెత్తచెదారాన్ని చూస్తే ఉద్యోగులు 'స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని ఎంత చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారో అర్థం అవుతుంది. సచివాలయం పక్కనే అంగన్వాడీ కేంద్రం కూడా ఉంది. కొన్నేళ్లుగా చుట్టుపక్కల ఇళ్లల్లోని ప్రజలు చెత్తను అక్కడ వేస్తున్నారని, ఈ విషయాన్ని గ్రామపంచాయతీ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అలాగే గ్రామంలోని గ్రంథాలయం, ఉర్దూ స్కూల్ వద్ద చెత్తచెదారం కుప్పలుగా పేరుకుపోయిత దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇక ప్రధాన రహదారులపై ఇసుక, మట్టి పేరుకుపో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వీటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కొత్తచెరువు సచివాలయం-3 వద్ద పేరుకుపోయిన చెత్తచెదారం

వైద్య కళాశాలల ప్రయివేటీకరణ ఆపాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖులు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రజా, విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఆదివారం పట్టణం లోని ఎన్‌జిఒ హోంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు అధ్యక్షతన రాయలసీమ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, ప్రముఖ న్యాయవాదులు సుమలత, అతావుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి శ్రావణి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పిపిపి పద్ధతి ద్వారా వైద్య విద్యను ప్రయివేటీకరణ చేయడం తగదన్నారు. పెనుకొండలో ఇప్పటికే రూ. 30 కోట్ల వరకూ ఖర్చు చేశారని, మరిన్ని నిధులు మంజూరు చేసి వేగవంతంగా భవనాలను పూర్తి చేసి వైద్య కళాశాలను ప్రారంభిస్తే పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రయివేట్‌కు ఇస్తే వైద్య విద్య ఫీజుల భారం పెరగడంతో పాటు వైద్యం అత్యంత ఖరీదైపోతుందన్నారు. కార్పొరేట్ వ్యక్తులకు వేల కోట్ల అప్పులు మాఫీ చేస్తారు కానీ వైద్య కళాశాలల నిర్మాణానికి రూ. 3వేల కోట్లు ఖర్చు చేయకపోవడం దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. పిపిపి మోడల్ ఎక్కడా సక్సెస్ కాలేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిచో రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్‌హెచ్.బాషా, చేనేత కార్మిక సంఘం నాయకులు ఖాదర్‌బాషా, సన్నప్పయ్య, ఎఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పోతలయ్య, ఎన్ఎస్‌యుఐ నాయకులు రావులచెరువు సురేష్, ఎపిఎస్ఎఫ్ నాయకులు బండి శివ, సిఐటియు నాయకులు ఆదినారాయణ, ఎవిఎస్ నరేష్, సాకే హరి, మురళి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పత్తి చంద్రశేఖర్

కూటమితోనే అభివృద్ధి

బుక్కపట్నం : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. బుక్కపట్నంలో ఆదివారం జనసేనపార్టీ నేత, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పూల శివప్రసాద్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, జనసేన నాయకులు సంజీవ రాయుడు, జయరాం, తోట అనిల్, దాసరి శ్రీనివాసులు, మహేష్, మన్సూర్, లోకేష్, సహకార సంఘం ఛైర్మన్ చెన్నకృష్ణ, సాకే యశోద, సామకోటి ఆదినారాయణ, సతీష్ రాయల్, మంజు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు వేతనాలివ్వాలి

గాండ్లపెంట : సివిల్ సప్లై గోదాములో పని చేస్తున్న హమాలీలకు తక్షణమే వేతనాలు చెల్లించాలని హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఎం.కొండ య్య, ఎర్రదొడ్డి బయన్న, నర్సింహులు కోరారు. వారు మాట్లాడుతూ రెండు నెలలుగా వేతనాలు అందడం లేదని, దీంతో కుటుంబ పోషణ భారమైందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల విషయమై పలుమార్లు అధికారులను కలిసినా ప్రయో జనం లేదన్నారు. ఉన్నతాధికారులు వేతనాలు మంజూరు చేయాలని కోరారు.

వీధి దీపాలు వెలగకపోవడంతో ఎంజెపి పాఠశాల వద్ద అలుముకున్న చిమ్మచీకట్లు

అంధకారంలో ఎంజెపి పరిసరాలు..!

రొద్దం : మండలంలోని ఆర్.మరవపల్లి గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే(ఎంజెపి) పాఠశాల వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో సాయంత్రం 6 గంటల నుంచి పాఠశాల పరిసరాల్లో అంధకారం నెలకొంటుంది. దీంతో రాత్రి వేళ పాఠశాల నుంచి బయటకు రావాలంటే విద్యార్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కావున అధికారులు స్పందించి పాఠశాల ముందు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు కోరుతున్నారు.

డివిజన్ ఎన్నికలను బహిష్కరించిన గ్రామ సర్వేయర్లు

ప్రజాశక్తి-పెనుకొండ

ఎపిఎస్ఈఎ డివిజన్ ఎన్నికల ను గ్రామ సర్వేయర్లు బహిష్కరిం చారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాల యంలోని భువన విజయం సమావేశ భవనంలో ఆది వారం డివిజన్ స్థాయి ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. పెనుకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మడకశిర, హిందూ పురం, పెనుకొండ నియోజకవర్గాల పరిధి లోని గ్రామ, మండల సర్వేయర్లు పాల్గొ న్నారు. గోరంట్ల మండల సర్వేయర్ తాతయ్య ఎన్ని కల అధికారిగా వ్యవహరించారు. నిబంధనల మేం కు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్యన నామినేషన్లు స్వీకరించి, 12 నుంచి 1 గంట వరకూ స్క్రూట్నీ నిర్వహించాలి. అయితే మధ్యా హ్నం 2.10 గంటల వరకూ నామినేషన్లు తీసుకోవ డానికి సమయాన్ని పొడిగించారు. 2 గంటలైనా అంత వరకూ వేసిన నామినేషన్స్‌తో ఎన్నికలు నిర్వహించకుండా ఎన్నికలకు హాజరు కాని వారి కోసం సమయాన్ని పొడిగిస్తూనే ఉన్నారు. దీంతో నామినేషన్ వేసిన అభ్యర్థులు, ఓటర్లు ఎన్నికలను బహిష్కరించారు. లిఖితపూర్వకంగా వారి అభ్యంత రాలను తెలిపారు. ఓ మండల సర్వేయర్ వల్లే ఇలా జరిగిందని గ్రామ సర్వేయర్లు అభిప్రాయపడ్డారు.

ఎన్నికల అధికారితో వాదిస్తున్న గ్రామ సర్వేయర్లు

అయ్యప్ప ఆలయానికి పూజాసామగ్రి వితరణ

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

మండలంలోని ఎం.కొత్తపల్లిబండపై వెలసిన అయ్యప్పస్వామి ఆలయానికి 41 రోజులకు సరిపడే పూజాసామగ్రిని ఆదివారం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టైలర్ నిజాం వలి అందజే శారు. పచ్చార్ల ఆంజనేయ లునాయుడు, పిట్టా ప్రభాకర్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అయ్యప్పస్వామి ఆలయానికి 14 ఏళ్లుగా టైలర్ నిజాం వలి 41 రోజులకు సరిపడే పూజా సామాగ్రిని అందిస్తున్నారని తెలిపారు. అలాగే అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సేవకులు బ్యాంక్ శీను, ఎబివిపి వాసు, జశ్వంత్, రమేష్, మధుశివ, సర్పంచి శంకర్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, జెసిబి సుధాకర్, శివాలయం నిర్మాణ దాత రఫీ, మహమ్మదాబాద్ రాము, ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు. ఆలయంలో అన్నదానం(భిక్ష) కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆంజనేయులునాయుడు తెలిపారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టైలర్ నిజాం వలి కుటుంబ సభ్యుల సహకారంతో 228 మంది మాలధారులకు భిక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 16 నుంచి జనవరి 16వ తేదీ వరకూ శాశ్వత దాతల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

పూజాసామగ్రి అందజేస్తున్న నిజాం వలి

తిమ్మమ్మ మర్రిమానును సందర్శించిన జడ్జిలు

నంబులపూలకుంట : మండలంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిమ్మమ్మ మర్రిమానును ఆదివారం విజయవాడ, చిత్తూరు, హిందూపురం న్యాయ మూర్తులు సందర్శించారు. వారికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తిమ్మమ్మ జీవిత చరిత్రను వివరించారు. ఒక కొమ్మ నాటగా 7.6 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించిందని తెలిపారు.

గాండ్లపెంట : మండలంలోని కటారు పల్లిలో ఉన్న శ్రీయోగి వేమన ఆలయాన్ని న్యాయ మూర్తులు సాదుబాబు, చిన్నబాబు, పద్మ రాజశేఖర్ కుటుంబం సమేతంగా సందర్శించారు. వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో గోడలపై ఉన్న యోగివేమన పద్యాలను పరిశీలించారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. వారి వెంట ఆలయ కమిటీ సభ్యుడు నందారెడ్డి, ఎఎస్ఐ వెంకటరాముడు, ఉన్నారు.

పాత్రికేయులకు సన్మానం

బత్తలపల్లి : అధికారంలో ఉన్నవారిని జవాబు దారీగా ఉంచడంలో, ప్రజలకు సమాచారం అందిం చడంలో పత్రికలు కీలకపాత్ర పోషిస్తాయని తేనె తెలుగు కల్చరల్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, కళాకారుడు శేషయ్యగారిపల్లి అంజనప్ప పేర్కొ న్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పిరమిడ్ ధ్యాన కేంద్రంలో మండ లంలోని పాత్రికేయులను శాలువాలు, మెమోంటోల తో సన్మానించారు. కార్యక్రమంలో ధ్యాన మందిరం గురువు మండల నాగేంద్ర, కళాభిషేకం డైరెక్టర్ పెద్దరికం సాయి, బొగ్గు రవిప్రసాద్, ఎం.రవీంద్ర, శ్రీనివాసులు, మహేష్, మహేంద్ర పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువకుడి ఇంటిపై దాడి.. ముగ్గురికి గాయాలు

వస్తువులు ధ్వంసం.. నగదు, బంగారం అపహరణ

ప్రజాశక్తి-బత్తలపల్లి

కూతురిని తీసుకెళ్లాడనే అనుమానంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఓ యువతి కుటుంబం యువ కుడి ఇంటిపై దాడి చేసిన సంఘటన శనివారం రాత్రి మండలంలోని దంపెట్ల గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలు.. దంపెట్ల గ్రామానికి చెందిన మల్లెల ఆదినారా యణ తన కుమార్తె గీత శనివారం మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే కుమార్తె కనిపించకుండా పోవడానికి శేఖర్ కుమా రుడు హరీష్ కారణమని భావించిన యువతి కుటుంబ సభ్యులు శేఖర్ ఇంటి వద్దకు వెళ్లారు. ఇంట్లో ఉన్న హరీష్ తండ్రి శేఖర్, తల్లి ఆదిలక్ష్మమ్మ, తమ్ముడు నాగేష్ కళ్లల్లోకి కారంపొడి చల్లి కట్టెలు, రాడ్లతో విచక్షణారహితంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన వారు తప్పించుకుని గ్రామస్తుల సహకారంతో ఆర్‌డిటి ఆసుపత్రికి వెళ్లారు. దీంతో యువతి బంధువులు హరీష్ ఇంట్లో వస్తువులు, 2 ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేసి రూ. 3 లక్షల నగదు, 10 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారన్నారు. బాధితులు ప్రథమ చికిత్స అనంతరం అనంతపురంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చేరారు. విషయం తెలిసిన వెంటనే ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప సిబ్బందితో వెళ్లి గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. బాధితుడు శేఖర్ ఫిర్యాదు మేరకు మల్లెల ఆదినారాయణ, వారి కుటుంబ సభ్యులు, మల్లెల హరిదాసు, వారి కొడుకులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గుండెపోటుతో వైసిపి నేత మృతి

ప్రజాశక్తి-బత్తలపల్లి

పొలంలో టమోటా పంటకు స్ప్రే చేస్తుండగా గుండెపోటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘ టన ఆదివారం మండలంలోని వెంకటగారిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. వైసిపి నేత బోయపాటి సూర్యనారాయణ(45) ఆదివారం తన పొలంలోని టమోట పంటకు మందు పిచికారి చేస్తూ కుప్పకూలి పడిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు బత్తలపల్లి ఆర్‌డిటి ఆసుపత్రికి, అక్కడి నుంచి అనంతపురం తీసుకెళ్లగా అక్కడ ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే వైసిపి నాయకులు బగ్గిరి బయపరెడ్డి, రామాంజనేయులు, ముసలప్ప, ఈడిగ కాకప్ప, చల్లా కృష్ణమనాయుడు, సాలక్కగారి శ్రీనివాసులు, హరికుమార్, వెంకటరాముడు, లింగమయ్య తదితరులు ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సూర్యనారాయణ(ఫైల్‌ఫొటో)